క్లుప్తంగా

మంత్రికి వినతి



మహబూబాబాద్: హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో ఉపముఖ్యమంత్రి, హోంశాఖమంత్రి మహమూద్‌అలీని మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ కలిసి కేసముద్రం మండలానికి ఫైర్‌స్టేషన్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంట నాయిని రంజిత్, యాళ్ల మురళీధర్‌రెడ్డి, రాజశేఖర్, ఆవుల వెంకన్న, తదితరులు ఉన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి చేయూత



డోర్నకల్: మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేయూతనందిస్తుందని డోర్నకల్ మున్సిపాలిటీ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో మున్సిపాలిటీలకు రూ.11,372 కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్లు జనార్దన్, శరత్ పాల్గొన్నారు.

గాయత్రి ఆలయంలో బ్రహ్మోత్సవాలు



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని నర్సంపేట రోడ్డులో గల శ్రీమహాగాయత్రి దేవి అమ్మవారి ఆలయంలో బ్రహ్మోత్సవ పూజలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు వంకోజు జలేంద్రాచార్యులు ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. బుధవారం ఉదయం 11.20 గంటలకు శ్రీమహాగాయత్రి దేవి అమ్మవారు, శ్రీవిశ్వకర్మ భగవాన్ స్వామివార్ల కల్యాణోత్సవం నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు.

అభినందనీయం

గూడూరు: గ్రామాల అభివృద్ధికి సహకరించడం, కర్తవ్య దీక్షతో విధులు నిర్వర్తించడం అభినందనీయమని ఎంపీపీ బానోతు సుజాత, జెడ్పీకో ఆప్షన్ ఎండీ.ఖాసీం అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ విజయలక్ష్మిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపీడీఓ రోజారాణి, ఎంపీఓ చంద్రమోహన్, కరణ్‌సింగ్, ఇమామ్, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

చిన్నగూడూరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం రెహమాన్ మాట్లాడుతూ.. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కలెక్టర్‌చే సన్మానించనున్నట్లు అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

కురవి: మండలంలోని అన్నిగ్రామాల్లో బూత్ స్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు పార్టీ డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు గ్రామాల్లో శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ సమావేశాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజు, పెంటయ్య, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



గూడూరు: హనుమకొండ, నర్సంపేట మండలాలకు చెందిన ఐదుగురు ఫొటో వీడియో గ్రాఫర్లు కారులో వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు 15రోజుల క్రితం కొత్తగూడెం ఇల్లందు ప్రాంతంలో మృతిచెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం తరఫునమంగళవారం రూ.1,35,500 చొప్పున అందజేశారు.

ఇళ్ల చుట్టూ చెట్ల పొదలు

- పాముల సంచారంతో ఆందోళన
- పొదల్లో పందులు, శునకాల మృతదేహాలు



శాంతినగర్‌లో ఇళ్ల మధ్య చెట్ల పొదలు



పొదల్లో చనిపోయిన పంది

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో ఖాళీ స్థలాల్లో చెట్లు, పిచ్చి మొక్కలు పొదలుగా ఏర్పడటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో స్థలాలను కొనుగోలు చేసి ఖాళీగా వదిలేయడంతో చెట్ల పొదలు ఏర్పడ్డాయి. చెట్ల పొదల నుంచి పాములు ఇళ్ల మధ్యకు వస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పందులు, కుక్కలు, పశువులు చెట్ల పొదలను ఆవాసాలుగా మార్చుకుంటున్నారు. ఖాళీ స్థలాలలో సమీప ఇళ్లకు చెందినవారు చెత్తతోపాటు ఆహారవ్యర్థాలు పడేస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. వర్షాలు పడినపుడు వరద నీరు నిల్వ చేరడం, చుట్టుప్రక్కల ఇళ్ల నుంచి వృథా నీరు ఖాళీ స్థలాల్లో చేరడంతో దోమలు, ఈగల బెడదతోపాటు దుర్గంధం వ్యాపిస్తోంది. ముఖ్యంగా చెట్ల పొదల్లో వివిధ కారణాలతో పందులు, కుక్కలు చనిపోతున్నాయి. మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది కుళ్లిన స్థితిలో ఉన్న కళేబరాలను తొలగించేందుకు నరకయాతన అనుభవిస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం స్పందించి ఖాళీ స్థలాల్లో చెట్ల పొదలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య సిబ్బందికి గ్లౌజులు, బూట్లు పంపిణీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలి



కేసముద్రం: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కేసముద్రం: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ సంరక్షణ నియమాలను వెంటనే రద్దు చేయాలంటూ మంగళవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాబన్న మాట్లాడుతూ.. అడవి నుంచి ఆదివాసులు ఖాళీ చేయాలని ప్రభుత్వ అధికారులు జారీ చేసిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలన్నారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తాజ్‌పాషా, వెంకన్న, హనుమంతు, పాషా, బబ్బూరి వెంకన్న, చంద్రమౌళి, సుమన్, ఐలయ్య పాల్గొన్నారు.

మహబూబాబాద్: అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని పలు సంఘాల నాయకులు బాబన్న, రాజన్న, దేవేందర్, యాకయ్య డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్, ఏఐకేఎస్, ఏఐపీకేఎస్‌తో పాటు పలు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తాజ్‌పాషా, వెంకన్న, నర్సయ్య, ఐలయ్య, ఉప్పలయ్య, సుధాకర్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: అటవీ హక్కులను నిర్వీర్యం చేసే అటవీ సంరక్షణ నియమాలు ఉపసంహరించుకోవాలని ఏఐకేఎంఎస్ తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న అన్నారు. మంగళవారం తహసీల్దార్ శివానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జాటోత్ భిక్షపతి, యాకూబ్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



మహబూబాబాద్: కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సంఘం బాధ్యులు

మహబూబాబాద్: ఎస్టీ కళాశాల బాలుర హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్‌సాయి కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారంరోజులుగా వర్కర్లు రాకుంటే విద్యార్థులతో వంట చేయిస్తున్న వార్డెన్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీ కాలేజ్ హాస్టల్‌కు సొంత భవనం లేక అద్దె భవనంలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు నానా తంటాలు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సింహాద్రి, ఉపేందర్, రఘు, నరేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

నర్సింహులపేట: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యను తీర్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌లో విద్యుత్ సమస్యతో బాలికలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే పరిష్కరించాలని కోరుతు డీటీ సంజీవకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్, యస్వంత్, మహేష్, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సముచిత స్థానం కల్పించాలి

చిన్నగూడూరు: సివిల్ అసిస్టెంట్ సర్జన్ మాదిరిగానే ఆయుర్వేద వైద్యులకు శ్రమకు తగ్గ వేతనంతోపాటు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ పల్లె దవాఖానా ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కరుణాకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడారు. కరోనా విపత్తు సమయంలో కుటుంబానికి దూరంగా ఉండి ఆయుర్వేదిక్ వైద్యులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వైద్యం అందించామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సమాన వేతనంతోపాటు ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ వీరన్న, మండల కోఆప్షన్ సభ్యులు మోసిన్ బేగ్, సర్పంచ్ మల్లయ్య, నాయకులు ధారాసింగ్, చెన్నయ్య, వెంకన్న ఉన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

మరిపెడ రూరల్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ అన్నారు. అమరవీరుల వేదిక ఆధ్వర్యంలో బీచ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పులతండాలో తెలంగాణ అమర వీరుడు జర్పుల సురేష్ నాయక్ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు.

పోలీస్ అధికారులకు సన్మానం



ఎస్పీని సన్మానిస్తున్న రామ్మోహన్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్: పట్టణ బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్, పోలీసు అధికారులను మున్సిపల్ చైర్మన్, బొడ్రాయి పునః ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. టౌన్ సీఐ వై.సతీష్, ఎస్సైలు రవి, క్రాంతికిరణ్, విజయరాంకుమార్, గోపి, దీపిక, పోలీస్ సిబ్బందిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకన్న, వేణు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా 'కంటి వెలుగు'



కంటివెలుగును ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

నెల్లికుదురు: గ్రామగ్రామాన కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి, తొర్రూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, మండల వైద్యాధికారి వంశీకృష్ణతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కొమురయ్య, శ్రీనివాసరెడ్డి, సూపర్ వైజర్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కార్యదర్శి, ఏఎస్ఎంలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

నెహ్రూసెంటర్: ఎస్సీ వర్గీకరణ చేపట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఓసీ క్లబ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దుప్పెల్లి అనిల్ మాట్లాడుతూ.. ఈనెల 13న హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు భిక్షపతి, సంజీవ, లచ్చమ్మ, శ్రీను, ఉపేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న ఉపేందర్

నెహ్రూసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంట ఉపేందర్ మాట్లాడుతూ.. లక్షల కుటుంబాలకు సేవలందిస్తున్న ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు, హమాలీ, భవన నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం పట్ల బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. కార్మికవర్గ అభ్యున్నతికి, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్‌లో సవరణలు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, రాజమౌళి, నాగన్న పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఎంపీపీ అంజయ్య

తొర్రూరు రూరల్: తెలంగాణ రాష్ట్రంలోని రైతులను ఆయిల్‌పామ్ సాగుకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని గోపాలగిరి గ్రామంలో సుమారు వంద ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఆయిల్‌ఫాం పరిశ్రమ స్థాపన, సీసీరోడ్డు, బీటీ రోడ్డు ఏర్పాటుకు నిధుల మంజూరు గూర్చి రాష్ట్ర ఆయిల్ పామ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, తొర్రూరు ఎంపీపీ తూర్పాటి అంజయ్యలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు హన్మకొండలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు అంకూస్, నాయకుడు రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణలో పాలకులు విఫలం



మాట్లాడుతున్న కవిత

గార్ల: స్వాతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు గడుస్తున్నా మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు వైఫల్య ం చెందారని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత ఆరోపించారు. మంగళవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ఐద్వా మండల కమిటీ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలికలపై లైంగిక దాడులకు పాల్పడుతున్న దుండగులకు కఠిన శిక్షలు పడే చట్టాలను పాలకులు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సమావేశంలో ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, సత్యవతి, సుజాత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్ తనిఖీ



తనిఖీ చేస్తున్న పీడీ నర్మద

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాల్లోని పలు అంగన్‌వాడీ సెంటర్‌లను మంగళవారం పీడీ నర్మద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు కేసముద్రంస్టేషన్‌లోని ఎంపీపీఎస్ ఆవరణంలోని, ఎర్రగడ్డ కాలనీలో గల అంగన్‌వాడీ సెంటర్‌లను, ఇనుగుర్తిలో ఎస్సీ కాలనీలో గల అంగన్‌వాడీ సెంటర్‌లలోని పరిసరాలను, న్యూట్రీగార్డెన్‌లను పరిశీలించారు. న్యూట్రీగార్డెన్స్ ఎక్కువగా పెంచాలని, పిల్లలకు సరైన పోషకాహారాలను అందించాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో సీడీపీఓ డెబోరా, సూపర్‌వైజర్ దుర్గా, భవాని, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గ్రీన్‌ల్యాండ్ ఆక్రమిస్తే చర్యలు

తొర్రూరు రూరల్: మండలంలోని వెలికట్ట గ్రామ శివారులోని సర్వేనంబర్ 173లోని గ్రామ పంచాయతీకి చెందిన గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రమేష్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని వెలికట్ట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రీన్ ల్యాండ్‌లో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోసాని పుష్పలీలా, ఉప సర్పంచ్ యాకన్న, వార్డు సభ్యుడు శంకర్ పాల్గొన్నారు.

సెలవు రోజుగా ప్రకటించాలి

బయ్యారం: బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని లంబాడీల ఐక్య వేదిక(లైవ్) మండల అధ్యక్షుడు శ్రీను, గౌరవ సలహాదారులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈనెల 12న నిర్వహించే సేవాలాల్ జయంతిలో బంజారాలు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు. సమావేశంలో జగ్గతండా సర్పంచ్ రమేష్, నాయకులు భావ్‌సింగ్, నాగు, హరిరాం, రాజేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

డోర్నకల్: స్థానిక కస్తూర్బా పాఠశాలలో బాలికలకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆమ్ ఆద్మీ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మేక్ ఇండియా నంబర్ వన్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, రాష్ట్ర కోశాధికారి భూక్యా శోభన్‌బాబు సహకారంతో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ప్రత్యేక అధికారి ఎస్‌కే మున్నీ, సురేష్‌బాబు, రాజేందర్, శరత్, మోహన్, సౌందర్య, అఖిల పాల్గొన్నారు.

పాముకాటుతో గేదె మృతి

నర్సింహులపేట: మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో మంగళవారం గుండెపూరి కొమురయ్యకు చెందిన పాడి గేదెకు పాము కాటు వేయడంతో మృతి చెందింది. దాని విలువ రూ.60వేలు ఉంటుందని బాధితుడు విలపించాడు.

మొక్కలను సంరక్షించుకోవాలి

మరిపెడ రూరల్: ఎండలు పెరుగుతున్నందున నర్సరీలోని మొక్కలను సంరక్షించుకోవాలని మరిపెడ ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి నిర్వాహకులకు సూచించారు. మరిపెడ మండలం ఆనెపురం గ్రామ పంచాయతీ పరిధిలోని హరితహారం నర్సరీని ఎంపీఓ మంగళవారం సందర్శించారు.

పంటపొలాల పరిశీలన

దంతాలపల్లి: మండలంలోని తార్పుతాండా, రామవరం గ్రామాలలో మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారి గాడిపెల్లి సందీప్ వరి పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా వరి పంటలో మొగి పురుగు ఉధృతిని గమనించి రైతులకు పలు సూచనలు చేశారు.

ఉద్యమిస్తేనే శ్రమకు తగిన ఫలితం

పెద్దవంగర: శ్రమ దోపిడీని చైతన్యవంతంగా ఆలోచించి సంఘటితంగా ఉద్యమిస్తేనే శ్రమకు తగిన ఫలితం దక్కుతుందని తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాం పుల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నవంగర బాయిల్‌మిల్ ఆవరణలో ఫిబ్రవరి 9న చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, వీరన్న, బాలు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చదువుకోవాలి

కొత్తగూడ: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ బానోతు వెంకన్న విద్యార్థుకు సూచించారు. బత్తులపల్లి జెడ్పీ హైస్కూల్, కేజీబీవీ పోలారం విద్యార్థులతో మంగళవారం మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు దయాకర్, పడతయ్య, రవి, అశోక్, నాగరాజు, గౌస్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన

కురవి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎయిడ్స్ నియంత్రణపై కళాకారులు అవగాహన కల్పిస్తూ, ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది జీఎస్ఎం శాంతారాణి, లక్ష్మీ, రమాదేవి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు చెల్లించాలి

బయ్యారం: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంను విక్రయించిన రైతులకు డబ్బులు చెల్లించాలని సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సకాలంలో డబ్బులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

కొత్తగూడ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం మండలకేంద్రంలో కళాజాతా నిర్వహించారు. కార్యక్రమంలో టీం లీడర్ కుమారస్వామి, కళాకారులు వెంకన్న, రవీందర్‌గౌడ్, వెంకన్న, రాజమౌళి, ప్రవీణ్ పాల్గొన్నారు.

రమాభాయి అంబేడ్కర్ జయంతి

గూడూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎదుగుదలకు కారణమైన ఆయన సతీమణి రమాభాయి అంబేడ్కర్ మహిళాలోకానికి ఆదర్శమూర్తురాలు అని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య కొనియాడారు. మండలంలోని మచ్చర్ల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రమాబాయి జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెం రజిత, వెంకన్న, వసంత, బాలయ్య, వెంకన్నగౌడ్, యాకూబ్, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

'హాకా' చైర్మన్‌కు సత్కారం

మహబూబాబాద్ రూరల్: హైదరాబాద్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ (హెచ్ఏసీఏ) చైర్మన్‌గా నియామకం అయిన ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మచ్చ శ్రీనివాసరావును మానుకోట జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరావు, ఉపాధ్యక్షుడు వీరన్న, ప్రసాద్, సూరయ్య, గిరిధర్‌గుప్తా, వెంకన్న పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: హాకా చైర్మన్ శ్రీనివాస్‌ను మండల ఫర్టిలైజర్ అసోసియేషన్, కిరాణ సంఘం సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏట వీరసింగ్, సీతారాం రెడ్డి, హరీశ్, కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, అంబరీష, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా భిక్షం

నర్సింహులపేట: నర్సింహులపేట గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా గౌని భిక్షం ఎన్నికయ్యాడు. ప్రధాన కార్యదర్శిగా మధు, కోశాధికారిగా బొమ్మిశెట్టి వెంకన్న, సభ్యులుగా గౌని ఉపేందర్, రాములు, మాణిక్యం, శ్రీకాంత్, కేశవ్, సోమయ్యలను ఎన్నుకున్నారు.

ప్రమాదవశాత్తు రోడ్డుపై కూలిన చెట్టు



రోడ్డుపై కూలిన చెట్టు

కేసముద్రం: ప్రమాదవశాత్తు ఏళ్లనాటి పెద్దవృక్షం ఒక్కసారిగా ప్రధాన రహదారిపై కూలిన సంఘటన మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కేసముద్రంస్టేషన్‌లోని ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన పైప్‌లైన్ మరమ్మతు పనుల కోసం, జీపీ సిబ్బంది గుంతను తవ్వారు. ఈమేరకు తవ్విన గుంత పక్కనే ఉన్న వృక్షం వేర్లు బయటకు వచ్చాయి. ఈక్రమంలో ప్రమాదవశాత్తు వృక్షం ప్రధాన రహదారిపై కూలడంతో, అక్కడే ఉన్న విద్యుత్ తీగలపై పడింది. దీంతో తీగలు తెగిపోయి స్తంభం విరిగి, చెట్టుతోపాటు రోడ్డుపై పడింది. నిజాం అనే వ్యక్తిపై చెట్టు కొమ్మలు పడడంతో తలపై స్వల్ప గాయాలయ్యాయి. రహదారిపై అడ్డంగా వృక్షం పడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈమేరకు సర్పంచ్ బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విరిగిపడిన వృక్షాన్ని జీపీ సిబ్బంది తొలగించారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



కొత్తగూడ: కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. హెచ్ఎం రాజమ్మ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన పోటీల్లో శైలజ, శ్రీనవ్య, సౌమ్య, నందిని, వర్షితలు ప్రథమ బహుమతి, కవిత, మానస, జనని, రుచిత, హర్షిత, హిందుజలు ద్వితీయ బహుమతి, సుప్రియ, నవ్య, సంధ్య, శ్రావణి, అవంతికలు తృతీయ బహుతులు సాధించినట్లు తెలిపారు.

సైనికుల్లా పని చేయండి

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



రేవంత్‌రెడ్డికి వీరతిలకం దిద్దుతున్న మహిళ

గూడూరు: రాష్ట్రంలో కేసీఆర్ పాలనకు అంతం పలికేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ యాత్ర మంగళవారం రాత్రి గూడూరుకు చేరుకుంది. ప్రధాన బస్టాండ్ సెంటర్‌లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కత్తి స్వామి ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. మహిళలు మంగళహారతి ఇచ్చి వీరతిలకం దిద్దారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చేది కాంగ్రెస్ పాలన అని, అందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఇక్కడి నుంచి కేసముద్రం మండలంలోని పెనుగొండకు వెళ్లారు.